ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 23-07-2025 సమయం13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా పలు చోట్ల వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. రానున్న రెండు రోజులలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది.

2. రాష్ట్రంలోని పేద మహిళలను కోటీశ్వరులు చెయ్యడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.

3. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీలో 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసిన సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని జిల్లాలోని ఆర్టీసీ బస్టాండుల్లో సంబరాలు నిర్వహిస్తున్నారు.

4. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

**వర్షాలు**

రాష్ట్రంలో పలు జిల్లాల్లో నిన్నటి నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. హైదరాబాద్ లో ఈ తెల్లవారుజాము నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో

అధికారులు అప్రమత్తం అయ్యారు. పలు చోట్ల నీళ్లు నిలవడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలిగి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

డెస్క్

హైదరాబాద్ వర్షాలు-పొన్నం ప్రభాకర్

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్... జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, మెట్రో వాటర్ వర్క్, ట్రాఫిక్ తదితర అధికారులతో మాట్లాడారు.

(పీఎన్/ఎస్డీపీ)

**కరీంనగర్**

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి నుండి భారీగా వర్షం కురుస్తుంది. కరీంనగర్ నగరంతో పాటు చొప్పదండి , మానకొండూరు, హుజురాబాద్ జమ్మికుంట ప్రాంతాలలో వర్షం ఇంకా కురుస్తోంది. ఈ ఉదయం 9 గంటల వరకు జిల్లాలో అత్యధికంగా మానకొండూరు లో 75.8 మిల్లి మీటర్, జమ్మికుంటలో 78 mm, కొత్తపల్లి లో 66.80 mm, వి సైదాపూర్ లో 68.8 mm లో వర్షపాతం నమోదు అయింది కరీంనగర్ నగరంలో తట్టు ప్రాంతాలు జలమయం కావడం తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

పిటిసి, కరీంనగర్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

భద్రాద్రీ కొత్తగూడెం జిల్లాలో    రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లావ్యాప్తంగా వాగులు, చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయి. కొన్ని చోట్ల వంతెనలపైకి వరద నీరు ప్రవహిస్తూ ఉండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మణుగూరు లోని లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్ళల్లోకి కూడా వర్షం నీరు చేరింది.

పిటిసి, భద్రాద్రీ కొత్తగూడెం

**సిరిసిల్ల-వర్షపాతం**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా  నిన్న రాత్రి నుండి తెల్లవారుజాము వరకు ఓ మోస్తరు వర్షం కురిసింది. సిరిసిల్ల పరిధిలో అత్యధికంగా 48.5 మిల్లీ మీటర్ల వర్షం అత్యల్పంగా చందుర్తిలో 4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని సీపీవో  శ్రీనివాస చారి తెలిపారు.

(పీటీసీ, సిరిసిల్ల)

**ఆసిఫాబాద్ - పిడుగు పాటు**

ఆసిఫాబాద్ జిల్లాలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షంలో పిడుగు పాటు కారణంగా ఓ వ్యక్తి మ్రుతి చెందారు.   కౌటాల మండలం తలోడి గ్రామానికి చెందిన   చాపిలే ఎమ్మాజీ  తన పొలం పనుల నుంచి తిరిగి వస్తుండగా పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మరణించారు.ఆయన పెద్ద కుమారుడు  అజయ్  తీవ్రంగా గాయపడి కౌటాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)

**మహబూబాబాద్-మున్నేరు వాగు**

మహబూబాబాద్ జిల్లాలోని గార్ల మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు  మున్నేరువాగు  పొంగిపొర్లుతోంది. గార్ల సమీపంలోని బ్రిడ్జిపై నుంచి నీరు ప్రవహిస్తుండటంతో మద్దివంచ, రాంపురం, పులిగుట్ట తండా వంటి పలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

(మహబూబాబాద్ జిల్లా, పి.టి.సి.)

**భద్రాద్రి వర్షాలు - ఎస్పీ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. నదులు , వాగులు పొంగి రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నందున ప్రజలు , వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని కోరారు. సెల్ఫీల కోసం ప్రమాదకర ప్రదేశాలకు వెళ్లొద్దని , చేపల వేటకు , పశువులను మేపడానికి వాగులు , నదుల దగ్గరకు వెళ్లకూడదుని సూచించారు.
(పీటీసీ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా)

**వాతావరణం**

రాష్ట్రంలో నేడు, రేపు పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది ఈ రోజు ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి , ములుగు, భద్రాద్రి కొత్తగూడెం  జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. నిర్మల్ , నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల , కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, వికారాబాద్, మహబూబ్‌నగర్  జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది.

(డెస్క్)

**మంత్రి వివేక్ - ఇందిరా మహిళా శక్తి**

రాష్ట్రంలోని పేద మహిళలను కోటీశ్వరులు చెయ్యడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక , మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈరోజు మంచిర్యాల జిల్లా మందమర్రి లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. మహిళ సంక్షేమం కోసం తమ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మందమర్రిలో మహిళ ల కోసం పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

(బైట్ మంత్రి వివేక్)

(పీటీసీ, మంచిర్యాల)

**సీఎం - ఢిల్లీ**

ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటన కోసం   ఈ ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయల్దేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా నేడు , రేపు ఢిల్లీలో పలువురు కాంగ్రెస్ అగ్రనేతలతో సమావేశవుతారు.  రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన, అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీ ఆమోదించి కేంద్రానికి పంపిన బిల్లుపై ప్రధానంగా చర్చించనున్నారు.

(ఎస్డీపీ)

**ఖమ్మం జిల్లా అభివృద్ధి**

ఖమ్మం జిల్లాను పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందని జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ఈ అభివృద్ధి జరుగుతోందని ఆయన అన్నారు. ఖమ్మం ఖిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి  29 కోట్ల రూపాయలు  కేటాయించారని, ఈ నిధులతో ఖిల్లాకు  రోప్‌వే నిర్మిస్తారని ఆకాశవాణితో చెప్పారు.

( బైట్ -ఖమ్మం జిల్లా పర్యాటక రంగ అధికారి సుమన్ చక్రవర్తి)

(పీటీసీ, ఖమ్మం)

**మహాలక్ష్మి - సంబరాలు**

మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీలో 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని జిల్లాలోని ఆర్టీసీ బస్టాండుల్లో సంబరాలు నిర్వహిస్తున్నారు. ఈ పథకంలో భాగంగా నల్గొండ రీజియన్ పరిధిలో ఇప్పటివరకు 10 కోట్ల 31 లక్షల మందికి పైగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి 502 కోట్ల రూపాయాలకు పైగా ఆదా చేసుకున్నారని రీజినల్ మేనేజర్ కె. జానీరెడ్డి చెప్పారు. జిల్లాల్లోని పలు ఆర్టీసీ డీపోలు , కార్యాలయాల వద్ద సంబరాలు నిర్వహిస్తున్నట్టు మా ప్రతినిధులు తెలిపారు.

(పీటీసీ, నల్లగొండ)

**జీహెచ్ఎంసీ హెల్త్ క్యాంప్స్ పొన్నం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, అందులో భాగంగా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని కృష్ణకాంత్ పార్క్ లో జీహెచ్ఎంసీ కార్మికులు , ఉద్యోగులు, పొదుపు సంఘాల సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఈ ఉదయం మంత్రి ప్రారంభించారు. ఈ శిబిరంలో మంత్రి పరీక్షలు చేయించుకొని , కార్మికులకు హెల్త్ కిట్‌లు పంపిణీ చేశారు.

(పీఎన్/ఎస్డీపీ)

**ఖమ్మం - బంద్**

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు చేస్తున్న బంద్ కారణంగా ప్రవేట్ విద్యాసంస్థలను స్వచ్ఛందంగా మూసివేశారు. ఉదయం తెరుచుకున్న ప్రభుత్వ పాఠశాలలను SFI, PDSU, AISF విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మూసి వేయించారు. పెండింగ్ ఫీజు బకాయిలు చెల్లించాలని , ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ

పోస్టులు, ఏంఈఓ, డీఈఓ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని AISF జిల్లా అధ్యక్షులు మడిపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

(పీటీసీ, ఖమ్మం)

**ఆసిఫాబాద్ – స్కూళ్ల బంద్**

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం SFI, PDSU విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లాలో విద్యాసంస్థల బంద్ కొనసాగుతోంది. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా మూతపడగా, PDSU, SFI నాయకులు ప్రభుత్వ పాఠశాలలను మూసివేయించారు.

(పీటీసీ, ఆసిఫాబాద్)